
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

గురువారం 17 అక్టోబర్ 2024

# ప్రతీ పనిలో నాణ్యత ఉండాలి

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

60వ డివిజన్, రామన్నపేట ఎస్సీ కాలనీలో సి.సి. కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**పాలేరు అక్టోబర్ 16 ప్రజా జ్యోతి**

అభివృద్ధి పనుల అన్నింటిలో నాణ్యత ఉండాలని, పనులన్నీ అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఎస్సీ కాలనీలో బుధవారం ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాలువ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా వేస్తున్న రెండు లైన్ల కాలువ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మనం చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉండవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలను ఎంపిక చేయాలి

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.
- గ్రామాలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలి.
- ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు.
- ప్రతి రైతుకు 2 లక్షల రుణ మాఫీ తప్పనిసరిగా పూర్తి చేస్తాం.. జనవరి నుంచి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా.
- ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



**పాలేరు అక్టోబర్ 16 ప్రజా జ్యోతి**

ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయాలని, ఒక అనర్హుడిని ఎంపిక చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచిలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న సమస్యలను ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా, మంత్రి అధికారులతో వెంటనే పనులు పూర్తి అయ్యేలా సూచనలు ఇస్తూ, సంబంధిత పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు పూర్తవుతున్న నేపథ్యంలో నెలాఖరు నాటికి గ్రామాల - మిగతా3లో

## అధికార పార్టీ తాటాకు చప్పులకు

# భయపడేది లేదు

- టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం హేయమైన చర్య
- అధికార ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ బిసి నాయకులపై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతుంది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే టిఆర్ఎస్ కే పట్టం
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో బుధవారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ఇంట్లో జరిగిన టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాత మధుసూదన్ మాట్లాడుతూ మా కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి జైల పాలు చేసి మమ్ముల ను అప్రతిష్ట పాలు చేస్తున్న అధికార పార్టీ నాయకులు మా కార్యకర్తలను, - మిగతా3లో

# తోటి కార్మికుని కుమార్తెకు ఘన సన్మానం

## తల్లిదండ్రుల కల నెరవేరుస్తా – ఖమ్మంపాటి స్నేహ

కల్లూరు అక్టోబర్ 16(ప్రజా జ్యోతి) : పట్టణంలో గల శాంతి నగర్ కు చెందిన సీనియర్ రాడ్ బెండింగ్ మేస్త్రి ఖమ్మంపాటి బాలస్వామి జీవిత ల కుమార్తె ఖమ్మంపాటి స్నేహ ఇటీవల విడుదలైన ఎంబిబిఎస్ ఫలితాల్లో తన సత్తాను చాటుకుని ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఉచిత సీటు సాధించి కళాశాలలో జాయిన్ అయింది.విషయం తెలుసుకున్న తోటి మండల భవన నిర్మాణ యూనియన్ కార్మికులు బుధవారం శాంతినగర్ లో గల ఖమ్మంపాటి బాలస్వామి నివాస గృహానికి వెళ్లి స్నేహ ని ఘనంగా సత్కరించారు. విద్యలో మంచిగా రాణించి తల్లిదండ్రుల కల,ఆశయాలను నెరవేర్చి,డాక్టర్ వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా స్నేహ మాట్లాడుతూ తండ్రి కష్టాన్ని చూడలేక కష్టపడి చదివానని, తప్పనిసరిగా తల్లిదండ్రుల కల నెరవేరుస్తానని,పెద్దల ఆశీస్సులతో ఇంకా కష్టపడి చదివి తల్లిదండ్రులకు,గ్రామానికి, సమాజానికి మంచి పేరు తీసుకొస్తానని ఆమె



అన్నారు. స్నేహ తల్లిదండ్రులు భవన నిర్మాణ కార్మికుల యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ అధ్యక్షులు ఉప్పు నరసింహారావు ఉపాధ్యక్షులు అల్లు ఆశీర్వాదం కార్యదర్శి షేక్ మహబూబ్ అలీ కోశాధికారి వేల్పుల రవి గౌరవ అధ్యక్షులు మూర్తాల పిచ్చిరెడ్డి షేక్ జానీ వడ్డాణపు సత్యం లాల్ మహమ్మద్ నల్లగట్ల మారయ్య ఖమ్మంపాటి అప్పారావు బసవయ్య యూనియన్ కమిటీ సభ్యులు శాంతినగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుంటుపడిన అభివృద్ధి పనులు పునరుద్ధరణ...

## ఎమ్మెల్యే చొరవతో షాది ఖానా పనులు ప్రారంభం.

సత్తుపల్లి అక్టోబర్16 ప్రజా జ్యోతి. : గత ప్రభుత్వ హయాంలో 2 కోట్ల రూపాయలతో వేంసూర్ రోడ్ లో గల షాదీఖానా శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించి ఆపేశారు. ప్రారంభించి ఇప్పటికి 13 నెలలు కాలం గడిచిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా వుండటం తో,పట్టణానికి చెందిన కొందరు ముస్లిం మత పెద్దలు, ముస్లింలు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా మట్టా రాగమయి దాయానంద్ నిర్మాణం పనులు చేపట్టాలని,నిరుపేదలైన ముస్లింలు ఏదైనా శుభకార్యం జరుపుకోవాలి అంటే చాలా ఇబ్బంది పడుతున్నామని, ఆమె దృష్టికి తీసుకుపోగా, టెండర్ పనులు ప్రారంభించి ఎందుకు ఆపినారు అనే విషయంపై ఆలోచించి, బుధవారం షాది ఖానా నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద ముస్లింలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన చేసి పనులు ఆపేయటం ఎందుకని ప్రజలకు ఉపయోగపడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని, నిరుపేదలకు ఉపయోగపడే ఏ పనైనా తాము ముందుండి, నియోజకవర్గం అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు అందరూ



ఎమ్మెల్యేకి అభినందనలు తెలిపారు.పనులు ప్రారంభించిన వారిలో చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గోలి శ్రీనివాస్ రెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మంచి సౌకర్యాలు అందించండి.



## ఇంకా అభివృద్ధి పదంలో ఆర్టీసీ డిపో ను నడిపించండి...ఎంఎల్ఏ మట్టా.

సత్తుపల్లి అక్టోబర్15 ప్రజా జ్యోతి. : ప్రజలకు మంచి సౌకర్యాలు కల్పించి,ఆర్టీసీని ఇంకా అభివృద్ధి పథంలోకి నడిపించాలని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆర్టీసీ ఉత్తమ అవార్డు వచ్చిన సందర్భంగా డిపో మేనేజర్ యు.రాజలక్ష్మి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, బొకే అందజేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించి,ఇంకా ఆర్టీసీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని కోరారు. ఇప్పటికే ఆర్టీసీ లాభాల్లో ఉంచారని,ముందు ముందు కూడా విద్యార్థులకు రవాణా సౌకర్యాలు,కాలేజీకి పిల్లలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అండగా ఉందని ఇంకా ప్రజలకు ఏమేమి కావాలో సౌకర్యాలు అందించే విధంగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం డిఎం ను ఎమ్మెల్యే దంపతులు సత్కరించారు. ఆమె వెంట ఆర్టీసీ సిబ్బంది కాంతారావు లు ఉన్నారు.

# వరి వెదజల్లే పద్ధతి పై అవగాహన




కల్లూరు అక్టోబర్ 16(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రావికంపాడులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో భారతీయ వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యం నేరుగా వరి విత్తే పద్ధతి,సాగు చేసే విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ వరి పరిశోధన సంస్థ కీటక విభాగ టెక్నికల్ ఆఫీసర్ టి.వెంకయ్య,సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్,మండల వ్యవసాయాధికారి రూప మాట్లడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ మార్పులు,అకాల వర్షాలు, తరిగిపోతున్న భూగర్భ నీటి వనరులు,వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సమస్య,కూలీల కొరత, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు బాగా పెరుగుట వల్ల వరి వ్యవసాయము గిట్టుబాటుకాక, వ్యవసాయ ఖర్చును తగ్గించుటకు రైతులకు నేరుగా విత్తే వరిసాగు పై అవగాహన కల్పించడం జరిగింది, వరిసాగు లాభసాటిగా చేసుకోవటానికి యాంత్రీకరణ చాలా అవసరం.పొలం తయారీ, విత్తడం,ఎరువులు వేయడం, కలుపు మందులు,క్రిమిసంహారక మందులు పిచికారీ చేయటం, వరికోత,కట్టడం,నూర్పిడి, ఆరబెట్టడం వంటి అన్ని పనులకు యంత్రములు,డ్రోన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి ఉపయోగించి సాగు ఖర్చును తగ్గించుకోవచ్చు. నాటు వేసే వరి సాగు ఖర్చు కంటే నేరుగా విత్తే వరిసాగు హెక్టార్ కి రూ.8వేల నుంచి 10వేల వరకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు.అలాగే డ్రోన్ టెక్నాలజీతో వరిలో స్ప్రే చెసే విధానం పై ప్రదర్శన ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యసా యాధికారి రూప,శ్రీను,యంగ్ ప్రొఫెషనల్ టి.శ్రీకాంత్,డ్రోన్ ఆపరే టర్ సంతోష్ రెడ్డి,గ్రామ రైతులు నాగరాజు,కృష్ణం రాజు, పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో నూతన ఉపాధ్యాయులు జాయినింగ్. ఆర్డర్లు అందజేసిన ఎంఈఓ జయరాజు.



కారేపల్లి, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన 25 మంది కి బుధవారం ఎంఈఓ జయరాజ్ జాయినింగ్ ఆర్డర్లు అందజేశారు సింగరేణి మండలంలో వివిధ పాఠశాలలో పనిచేయుటకు ఇటీవల జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో ఎంపికైన అభ్యర్థులు మండల విద్యాశాఖ అధికారిని కలిసి నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నూతనంగా విధులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తమ విధుల నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం వహించవద్దన్నారు. సమయపాలన పాటిస్తూ సకాలంలో పాఠశాలలకు రావలసిందిగా కోరారు. అదేవిధంగా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు బి. విజయ్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మువ్వా.



సత్తుపల్లి అక్టోబర్16 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు బుధవారం పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన కొప్పుల రమేష్ శారద దంపతుల కుమారుడు పవన్ కుమార్ శివాని వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విష్ణుబండ సత్తుపల్లి కల్లూరు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. ఆయన వెంటదొడ్డ రాజేంద్రప్రసాద్(అమ్ములు), కొత్తూరు కోటేశ్వరరావు, కాల్నేని సాయి, దారావత్ నాగరాజు, మిద్దె రామకృష్ణ, రాజేష్, వినుకొండ వెంకటరామయ్య, వెంకట్ రెడ్డి, జక్కంపూడి శ్రీనివాస్ రావు ,మన్నెన్ని రాంబాబు, మానస నాని, కనుమతిరెడ్డి శంకర్ రెడ్డి ,మౌలాలి, రహీం, సిద్ధన బోయిన సత్యనారాయణ తదితరులున్నారు.

## మనస్థాపంతో పురుగు మందు తాగి యువకుడు మృతి.




సత్తుపల్లి అక్టోబర్16 ప్రజా జ్యోతి.: భార్య పుట్టింటికి పోయి రాలేదని,మనస్థాపంతో ఓ యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. హెడ్ కానిస్టే బుల్ హరిప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన పొట్టా పవన్ (25) తన భార్య పుట్టింటికి పోయి రాకపోవటంతో, మంగళవారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య గోపికృష్ణకుమారి, కుమారుడు కుమార్తె ఉన్నారు. తండ్రి పోతురాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంచార్జీ తహశీల్దార్ గా వనజ బాధ్యతలు స్వీకరణ..



తల్లాడ, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్ ):తల్లాడ ఇంచార్జీ తహశీల్దార్ గా డిప్యూటీ తహశీల్దారు వనజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తహశీల్దారుగా విధులు నిర్వహించిన రవికుమార్ ఖమ్మం అర్బన్ కు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ మేరకు డిటిని ఇంచార్జి తహశీల్దార్ గా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు.

# ప్రతీ పనిలోనాణ్యత ఉండాలి







### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### 60వ డివిజన్, రామన్నపేట ఎస్సీ కాలనీలో సి.సి. కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన

పాలేరు అక్టోబర్ 16 ప్రజా జ్యోతి : అభివృద్ధి పనుల అన్నింటిలో నాణ్యత ఉండాలని, పనులన్నీ అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఎస్సీ కాలనీలో బుధవారం ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాలువ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా వేస్తున్న రెండు లైన్ల కాలువ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మనం చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉండవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాదాచారులపైకి అతివేగంగా దూసుకెళ్లిన కారు





### 8 మందికి గాయాలు

కల్లూరు అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):మండల పరిధి పేరువంచ ఎన్టీఆర్ కాలనీ వద్ద అతివేగంగా పాదచారులను వెనక నుండి ఢీ కొట్టిన కారు చెల్లాచెదురుగా ఎగిరిపడిన పాదచారులు.స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తిరువూరు నుండి కల్లూరు వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు పేరువంచ ఎన్టీఆర్ కాలనీ నుండి పేరువంచ సెంటర్ వైపు వెళుతున్న 8 మంది పాదచారులను అతివేగంగా వెనుక నుండి ఢీకొట్టడంతో పాదచారులు గాల్లోకి ఎగిరిపడ్డారు.ప్రమాద దృశ్యం చూసిన స్థానికులు తీవ్ర భయందోళనకు గురయ్యారు.కారు ఆగకుండా కొంత ముందుకు వెళ్లి చెట్టును బలంగా ఢీకొట్టడంతో కారు తీవ్రంగా దెబ్బతింది.పాదాచారులలో ఆరుగురికి స్వల్ప గాయాలవ్వగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో వారిని మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు.ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని కారుని స్టేషన్ కు తరలించారు.


# జోనల్ క్రీడ ఉత్సవాల్లో తిరుమలాయపాలెం విద్యార్థుల ప్రతిభ బేష్

తిరుమలాయపాలెం, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ గేమ్స్ లో భాగంగా ఇటీవల కూసుమంచి– ముదిగొండ జోన్ లో నిర్వహించినటువంటి జోనల్ క్రీడోత్సవాలలో తిరుమలాపాలెం మండలం ఓవరాల్ ఛాంపియన్గా నిలిచింది తిరుమలాయపాలెం జట్టు అండర్ 17 సీనియర్ బాలుర కబడ్డీలో విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుచుకున్నది అదేవిధంగా సీనియర్ బాలుర ఖో ఖో లో ద్వితీయ బహుమతి సీనియర్ జూనియర్ బాలికల విభాగాలలో వాలీబాల్ లో తిరుగులేని విజేతగా తిరుమలాయపాలెం జట్టు నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నది. అండర్ 14 జూనియర్ బాలుర విభాగంలో ఖో ఖోలో సైతం విజేతగా నిలిచి ఓవరాల్ ఛాంపియన్గా తిరుమలాయపాలెం జట్టు ఆవిర్భవించింది. అదేవిధంగా జోనల్ నుంచి జిల్లా స్థాయి ఖో ఖో లో సైతం రన్నరప్ గా నిలిచి తిరుమలాయపాలెం మండల జట్టు అందర్నీ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహించినటువంటి ఒక కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి జోనల్ క్రీడోత్సవాలలో



ఓవరాల్ చాంపియన్లుగా నిలిచిన తిరుమలాయపాలెం మండల క్రీడాకారులను, వారికి వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు గంగా ప్రసాద్, సైదులు, పాపారావు, సుజాత, కవిత, రాజేశ్వరి, అలివేలు, చంద్రకళ అను వారిని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, మండల క్రీడోత్సవాల కన్వీనర్ విజయకుమారి, తిరుమలాయపాలెం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సీతారామరెడ్డి, జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డిలు అభినందించారు.

# మండల వ్యాప్తంగా పండగ వాతావరణం లో చావా శివరామకృష్ణ జన్మదిన వేడుక





తిరుమలాయపాలెం, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రధాన అనుచరుడు చావా శివరామకృష్ణ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఊరూవాడా కేకులు కట్ చేసి తమ యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సామాజిక మాధ్యమాలలో పోస్టులతో హొరెత్తిస్తున్నారు, దీంతో 'హ్యాపీబర్త్? డే ప్యూర్ లీడర్ " హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. పుట్టినరోజు వేడుకలకు హాజరు అయిన చావా శివరామకృష్ణ తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో కేక్ కట్ చేసి అభిమానులతో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు అనంతరం ఎర్రగడ్డ గ్రామంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో చావా శివరామకృష్ణ పాల్గొని ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు చావా శివరామకృష్ణ చిత్రపటంతో ర్యాలీ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పార్టీ నేతలు శివరామకృష్ణ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని, కేక్ కట్ చేసి పంచిపెట్టారు చావ శివరామకృష్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మత పెద్దలు సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి నాయక్, మాజీ ఎంపీటీసీ గుగ్గిల అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మిరియాల విక్రం రెడ్డి, పోట్ల కిరణ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ సైఫుద్దీన్, సిరి గద్దె ఉపేందర్, బత్తుల రవికుమార్, మేకల సైదులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, చావా శివరామకృష్ణ యువసేన సభ్యులు దూది మెట్ల వెంకట్, యాదవ్, రావూరి యాకూబ్, దొడ్డ గురవయ్య, గుగులోత్ సురేష్ నాయక్, సోమనబోయిన మహేష్, బెల్లం రమేష్, బెల్లం రాము, పోలేపొంగు నరసింహారావు, కుమ్మరి కుంట్ల నాగరాజు, షేక్ దాన్, జడల రమేష్, షేక్ సైదా, అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలను ఎంపిక చేయాలి

-మొదటిపేజీ తరువాయి

వారీగా మంజూరు చేయాల్సిన ఇండ్ల జాబితా వస్తుందని, మొదటి దశలో నిరుపేదలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని సూచించారు. అనర్హులకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిస్తే ఆ ఇంటిని రద్దు చేయడంతో పాటు, సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పూర్తయిందని, నాలుగు, ఐదు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని, ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రేషన్, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, మొదలగు అన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చని అన్నారు. జనవరి ఒకటి నుంచి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ పెండింగ్ ఉన్న 13 వేల కోట్లు విడుదల చేయడం జరుగుతుందని, ఏ రైతుకు కూడా రుణమాఫీ ఎగ్గొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తామని, ఆ షెడ్యూల్ ప్రకారం 2 లక్షల పైగా రుణాలు ఉన్న వారు పై నున్న రుణాలు చెల్లిస్తే 2 లక్షల వరకు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తామని అన్నారు. బయటి ప్రాంతాల నుంచి సన్న వడ్లు మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి వారం మండలంలోని గ్రామాలను ఎంపిడిఓ, తహసిల్దార్ లు తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజలకు అవసరాల మేరకు అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న చోట నీరు సరఫరా చేయాలని, లేని పక్షంలో స్థానికంగా ఉన్న వనరులను సమకూర్చుకొని యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేసే విధంగా పనులు



చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, తర్వాత డ్రైయిన్ల నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల పర్యటన సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం నుంచి దశల వారీగా మంజూరు జరిగేలా చర్యలు తీసుకుంటా మని అన్నారు. దూరదృష్టితో అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా స్మశాన వాటికలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మంజూరు చేసిన పనులు త్వరగా గ్రౌండ్ చేయాలని, గ్రామ అవసరాలను పరిశీలించి మరోసారి చేయడం జరుగుతుందని, అభివృద్ధి పనులు పూర్తయితే వాటికి బిల్లును సైతం త్వరగా అందేలా చూస్తానని మంత్రి తెలిపారు. ముత్తగూడెం విద్యార్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి. బస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లెగూడెం నుండి ఎం.వి. పాలెం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పడిపోయిన విద్యుత్ పోల్ లను వెంటనే తొలగించాలని, వేలాడుతున్న విద్యుత్ వైర్ లను సరి చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ సురేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తన్విశ్రీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మట్టా.



సత్తుపల్లి అక్టోబర్16 ప్రజా జ్యోతి. : మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన సున్నం నరసింహారావు పద్మ ల మనమరాలు తన్వి శ్రీ మొదటి జన్మదిన వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బుధవారం హాజరై చిన్నారిని దీవించి ఆశీర్వదించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు,రఫీ,కమల్ పాషా తదితరులున్నారు.

## అధికార పార్టీ తాటాకు చప్పులకు భయపడేది లేదు

-మొదటిపేజీ తరువాయి

మా నాయకులను అణిచివేయాలని చూస్తే ఎవరు భయపడేది లేదని, ఎవరు భయపడవద్దని, ఉద్యమాలకు పురిటి గడ్డ తిరుమలాయపాలెం మండలమని ఇలాంటి తాటాకు చప్పులకు భయపడేది లేదని పోలీసుల కేసులు కొత్త కాదు, జైలు గోడలు కొత్త కాదు మమ్మల్ని అనగ తొక్కాలని చూస్తే అంతకంతకు వాళ్లే దిగజారి పోతారని పార్టీ క్యాడర్ని అ ప్రతిష్టపాలు చేయాలని అధికారపక్ష వారు చూస్తున్నారని కార్యకర్తలు ఎవరు కూడా మనోధైర్యంకోల్పోవద్దని, ఎవరు నిరాశకు లోను కాకూడదని కమ్యూనిస్టు భావాలు కలిగిన వీరన్న మా ఉద్యమ పార్టీలో చేరితే అతని ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది దుర్మార్గులు అక్రమ కేసులు పెట్టి వేధించడం సరైనది కాదని, భాష బోయిన వీరన్న ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తు మా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని, మా కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని పార్టీని కార్యకర్తలను అనగ తొక్కాలని ప్రయత్నాన్ని మానుకోవాలని మేము 10 సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పలు అభివృద్ధి పథకాలు, సంక్షేమ ఫలాలు, సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రానికి అందించినామని మీకు ఇప్పుడు ఒక అవకాశం వచ్చిందని దానిని వినియోగించుకుని ప్రజలకు మంచి సేవ చేస్తారని ప్రజలు అధికారం కట్ట పెట్టారని, మీరు అధికార దుర్వినియోగం చేస్తున్నారని మా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ కార్యకర్తలు నిరాశపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకొని ప్రజాసేవకే అంకితం అవ్వాలని, లేదంటే ప్రజలుతగిన గుణపాఠం చెబుతారు, ప్రజాతీర్పు మీ ప్రభుత్వానికి పట్టం కట్టారు, అదేవిధంగా మిమ్మల్ని పెట్టే రోజు దగ్గరలో వస్తుందని, మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతుందని ఈ 10 నెలల్లో మీరు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో మీరే చెప్పాలని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని మీకు ఏ రకమైన బుద్ధి చెప్పాలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తిరుమల రావు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాషా బోయిన వీరన్న, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, మాజీ సర్పంచులు కొండ బాల వెంకటేశ్వర్లు, తాత రవీందర్, పరికపల్లి చంద్రశేఖర్, బోడ మంచ నాయక్, భాష బోయిన శైలజ, తమ్మిర వెంకటరెడ్డి, దివ్వెల శ్రీనివాస్, పోట్ల జగదీష్, అన్నపర్తి ఉప్పయ్య, లపంగి రాములు, పోట్ల రామచంద్రయ్య, మట్ట వెంకటయ్య, అన్నెపర్తి దర్గయ్య, గాదరి బాబు, నవీన్, యాకయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.